క్లుప్తంగా

విప్లవ పార్టీలు ఏకమవ్వాలి



సిరికొండ: దేశంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా విప్లవ పార్టీలు ఏకమవ్వాల్సిన అవసరం ఉందని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రభాకర్ అన్నారు. మండలంలోని గడ్కోల్‌లో బుధవారం సిరికొండ, ధర్పల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ. దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని, ఐక్యత మహా సభను ఖమ్మంలో మార్చి నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు రామకృష్ణ, దేవరాం, రమేష్, బాబన్న, రమ, సాయారెడ్డి, అనీస్. దామోదర్, నారాగౌడ్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జీపీఎస్ జెండాగల్లి పాఠశాలలో బుధవారం మేయర్ నీతూకిరణ్ సహకారంతో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో తిరుమల డెంటల్ కాలేజ్ వైద్యులు, విద్యార్థులకు దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న విద్యార్థులకు చికిత్సలు, మందులు అందించారు. ఆరోగ్యంపై వైద్యురాలు ప్రమీల అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిధి వినోద్ కుమార్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మంజుల, నరేష్, కవిత శ్రీనివాస్, శైలజ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలో బుధవారం పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బకాయి చార్జీలు ప్రభుత్వమే చెల్లించేలా చూస్తామన్నారు. నాయకులు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్, శంకర్, రవీందర్‌రెడ్డి, వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌అర్బన్: నగరంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లాశాఖ క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. డీఈవో మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, విద్యార్థులపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాయకులు రామచంద్ర గైక్వాడ్, భూషణ్, మోతె సాయన్న, సాయిలు, నితిన్, శివానంద, భూమయ్య, వనిత పాల్గొన్నారు.

ఘనంగా శారదమాత జయంతి



నిజామాబాద్ సిటీ: నగరంలోని శివాజీనగర్ రామకృష్ణ విద్యానికేతన్‌లో బుధవారం జగజ్జనని శారదమాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విశేషపూజ, గీతాపారాయణం, హారతి, ప్రత్యేక భజనలు నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల వ్యవస్థాపకుడు ఎస్ఎన్ చారి, హెచ్ఎం శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



సిరికొండ: మండల కేంద్రంలో అయోధ్య రాముల వారి అక్షింతలను, చిత్రపటాలను బుధవారం రామభక్తులు బృందాలుగా ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. అంతకుముందు వారు లొంక రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.





తెయూలో పూలేచిత్రపటానికి పూలమాల వేస్తున్న తెయూ ప్రిన్సిపాల్ ఆరతి.. ముషీర్‌నగర్ పాఠశాలలో..



సారంగాపూర్ బీఈడీ కళాశాలలో..



నగరంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో..

మహిళా విద్య ప్రదాత పూలే

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: దేశంలో ప్రథమ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, మహిళా విద్యా ప్రదాత సావిత్రీబాయి పూలే అని పలువురు వక్తలు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అలాగే నగరంలోని పూలే విగ్రహం, చిత్రపటాలకు వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్త్రీల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి సావిత్రీబాయి పూలే అన్నారు.



జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న పీఆర్టీయూ ప్రతినిధులు

నేటి మహిళలు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళ దినోత్సవంగా జరపాలని, ఆమె చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్పించాలని అన్నారు. బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేటి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. బీసీటీయూ సావిత్రిబాయి పూలే పురస్కారాల కార్యక్రమం 9వ వార్షికోత్సవం ఈ నెల 12న న్యూ అంబేడ్కర్ భవనంలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నగరంలో ఏఐఎస్ఎఫ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిచారు. అలాగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నగర కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానోతు రఘురాం, తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వామిరావ్ పాల్గొని, మాట్లాడారు. పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆమె జయంతి రోజున ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని కోరారు.



నగరంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు



బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..



ఐటీఐ కళాశాలలో..



పూలే విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న మేయర్ నీతూకిరణ్, నేతలు



బోర్గాం(పి) గ్రామంలో..



బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో..



ఎస్ఎఫ్ఐ సెమినార్‌లో మాట్లాడుతున్న స్వామిరావ్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- నియోజకవర్గంలోని గ్రామాల్లో కొనసాగుతున్న 'ప్రజాపాలన'



గుండారంలో మాట్లాడుతున్న అధికారి



దూస్‌గాం గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి/సిరికొండ/నిజామాబాద్‌రూరల్/ఇందల్వాయి/ధర్పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రతి ఒక్క ఇంటికి చేరుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అభయహస్తం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. బుధవారం డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామంలోని నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులలో తప్పులు లేకుండా చూడాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం ఇందల్వాయి మండలం గన్నారం గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని చీమన్‌పల్లి, తాటిపల్లి, పాకాల, తూంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి పరిశీలించారు. నిజామాబాద్‌రూరల్ మండలంలోని గుండారం గ్రామంలో ఎంపీడీవో మల్లేష్ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ధర్పల్లి మండలంలోని హోన్నాజీపేట్, రామడుగు, డీబీ తాండ, దమ్మన్నపేట్ గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. డీఆర్‌డీవో చందర్‌నాయక్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఆయా మండలాల తహసీల్దార్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





చీమన్‌పల్లిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి.. పుప్పలపల్లి గ్రామంలో..



హోన్నాజీపేట్‌లో..

బీఆర్ఎస్ నాయకుల అక్రమాలు వెలికితీస్తాం..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నియోజకవర్గంలో పదేళ్లలో బీఆర్ఎస్ నాయకుల అక్రమాలు వెలికి తీస్తామని, ఏ ఒక్కరిని విడిచిపెట్టేది లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు.బుధవారంమండలంలోని ముదక్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రజలు పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై పలు సమస్యలు, అవినీతి, అక్రమాలను ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన పైవిధంగా స్పందించారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో నెలకొన్న అన్ని సమస్యలకు విడతల వారీగా పరిష్కారం చూపుతామని తెలిపారు.

కాంగ్రెస్‌లో సర్పంచ్ చేరిక..

ముదక్‌పల్లి సర్పంచ్ రాగుల సుజాత కాంగ్రెస్‌లో చేరారు. ఆమెకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అలాగే గుడితండాకు చెందిన రంగ్యానాయక్, ముదక్‌పల్లికి చెందిన యువకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వైస్ ఎంపీపీ అనితా ప్రతాప్‌సింగ్, సీనియర్ నాయకులు ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, ఎల్లోల సాయిరెడ్డి, న్యాల్‌కల్ సర్పంచి గంగాప్రసాద్, మాజీ ఎంపీపీ కెతావత్ యాదగిరి, సంతోష్‌రెడ్డి, బోడ మహేందర్, సురేష్ నాయక్, ప్రత్యేకాధికారి సంజీవ్‌కుమార్, ఎంపీడీఓ లింగం, తహశీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ముదక్‌పల్లి సర్పంచ్ సుజాత

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం గ్రామ శివారులోగల ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు, సర్పంచ్ శివారెడ్డి ఎమ్మెల్యేను సన్మానించారు. నాయకులు గంగాధర్, తారాచంద్‌నాయక్ పాల్గొన్నారు.

పూలే అవార్డు అందుకున్న శ్రీలత



నిజామాబాద్‌నాగారం: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నల్లగంటి శ్రీలతకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	40	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	70	90	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,450	వెండి (కిలో)	77,400
22 క్యారెట్స్	58,506		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	210	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-2	సలార్ 10.20, 7.20, 10.30
	హాయ్ నాన్న(తెలుగు)-1.30
	డెవిల్(తెలుగు)-4.25
స్క్రీన్-3	డెవిల్(తెలుగు)-10.15,7.30,10.30
	సలార్(తెలుగు)- 1.10,4.20
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	సలార్(తెలుగు)- 11.25, 6.10, 9.45
	బబుల్‌గమ్(తెలుగు)-3.00
స్క్రీన్-2	డెవిల్(తెలుగు)-11.15,6.00
	సలార్(తెలుగు)-2.25 9.10
స్క్రీన్-3	బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్ (తెలుగు)-12.25
	ఉమాపతి(తెలుగు)-3.15
	హాయ్ నాన్న(తెలుగు)-6.45
	యానిమల్(తెలుగు)-10.00
స్క్రీన్-4	డంకీ(హిందీ)-12.20 6.55
	హాయ్‌నాన్న(తెలుగు)-3.40
	బబుల్‌గమ్(తెలుగు)-10.15
దేవి	డెవిల్(తెలుగు)
నటరాజ్	బబుల్‌గమ్(తెలుగు)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లి ప్రాంతానికి చెందిన సంజీవ్ –అశ్వినిల కూతురు మనోశ్రేష్ఠ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. దీంతో బాధిత కుటుంబానికి ఏఅండ్‌ఏడీ ఫౌండేషన్ నుంచి రూ. లక్ష చెక్కును బుధవారం సంస్థ ప్రతినిధులు విజయపాల్‌రెడ్డి, రజిత అందజేశారు. దాతలు ఇంకా ఎవరికైనా ముందుకు వచ్చి సహాయం చేయగలరని చిన్నారి తల్లిదండ్రులు సంజీవ్, అశ్వినిలు కోరారు. దాతలు తమ మొబైల్ నెంబర్ 9989869672, 9553702793 సంప్రదించలన్నారు.

జిరాక్స్, ప్రింటర్ అందజేత

మోపాల్: మండలంలోని ఎల్లమ్మకుంట గ్రామస్తుల సౌకర్యార్థం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతావత్ యాదగిరి రూ.20వేల విలువైన జిరాక్స్, ప్రింటర్ యంత్రాన్ని గ్రామపంచాయతీకి అందజేశారు. యాదగిరి మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులకు అవసరమైన జిరాక్స్‌లు, ప్రింట్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో యంత్రాన్ని అందించానని తెలిపారు. ప్రత్యేకాధికారి సంజీవ్‌కుమార్, ఉపసర్పంచి, ఏపీఎం మోహన్ ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి: జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ –17 బేస్‌బాల్ పోటీలకు మండలంలోని మిట్టాపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి కొమిరె విష్ణు ఎంపికైనట్లు హెచ్ఎం సుశీల్‌కుమార్ తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ బేస్‌బాల్ పోటీల్లో విష్ణు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..

నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని ఇందల్వాయిలోగల గిరిజన సంక్షేమ కళాశాల (బాలికల) విద్యార్థినులు ఆరుగురు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. ఈసందర్భంగా వారిని బుధవారం ప్రిన్సిపాల్ శ్రీలత, పీఈటీ సరిత, పీడీ శృతి అభినందించారు. జనవరి 11నుంచి 14 వరకు సిద్దిపేట, గజ్వేల్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ సీనియర్స్ బాలికల పోటీలకు వారు వెళ్లనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాగారం 50 క్వార్టర్స్‌లో నివాసం ఉండే కృష్ణవేణి అనే వృద్ధురాలు ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బాధిత కుటుంబం పేదలు కావడంతో బుధవారం శ్రీలక్ష్మీచేయూత సేవా సమితి సభ్యులు వారికి రెండు నెలలకు సరిపడ కిరాణాసామగ్రిని అందించారు. అలాగే నగరంలోని అశోక్‌వీధి ప్రాంతంలో నివసించే సునీత ఇటీవలే భర్తను కోల్పోయి తన ఇద్దరు పిల్లలతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతోంది. దీంతో బాధిత కుటుంబానికి శ్రీలక్ష్మీచేయూత సేవా సమితి సభ్యులు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. సభ్యులు చిలుముల భూషణ్ చారి, లక్ష్మణ్, పూర్ణ చందర్, శ్రీనివాస్‌లున్నారు.